

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 26 నవంబరు 2025 పేజీలు 8


# మహిళల గౌరవాన్ని పెంచుతున్నాం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మహిళఅంటే కుటుంబానికి పునాది, సమాజానికి దిశానిర్దేశకురాలు. అటువంటి మహిళల జీవితాల్లో ఆత్మగౌరవం,ధైర్యం, ఆర్థిక స్థిరత్వం, భద్రతను నింపే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మహబూబ్ నియోజక వర్గంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గం లోని 1539 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.1,84,39,513 విలువైన వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల చిన్నవ్యాపా రాలు, స్వయం ఉపాధి యూనిట్లు, కుటుంబఆర్థికాభివృద్ధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసిన పాలకులు వడ్డీలేని రుణాల పంపిణీని నిలిపివేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని వడ్డీలేని రుణాలను పునఃప్రారంభించిందన్నారు. గత రెండు సంవత్సరాలలోనే జిల్లాలో మహిళలకు సుమారు 21 కోట్ల మేర రుణాలు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిందని తెలిపారు. దీని ద్వారా మహిళలు ఉపాధి, విద్య, వైద్య, దైవ, శుభ కార్యాలకు కోసం ధైర్యంగా ప్రయాణిస్తున్నారని, రెండు సంవత్సరాలుగా జిల్లాలోనే ఉచిత ఆర్.టి.సిబస్‌లలో ప్రయాణం ద్వారా రూ.1292 కోట్ల మేర లబ్ధి చేకూరడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల గౌరవాన్ని మరింత పెంచామని, పద్దెనిమిది యేళ్ళు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మహిళలు కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలని అన్నారు. మహిళలు చేత నిర్వహించే సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు సొసైటీ ఏర్పాటు జరిగిందని,వీరికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు నందించాలని అన్నారు. కాంగ్రెస్‌పాలనలో మహిళను కేవలం లబ్ధిదారుగా కాకుండా, కుటుంబ ఆర్థిక స్తంభంగా గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. “మీరు మాకు ఓటు మాత్రమే కాదు, మా విజయం వెనుక ఉన్న శక్తిమీరే. మిమ్మల్ని మాకుటుంబ సభ్యుల్లా చూసుకోవడం మా బాధ్యత. మీ అభివృద్ధే మా పరిపాలన ధర్మం” అని ఎమ్మెల్యే భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం విశిష్ట విధానాలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఇప్పటి వరకు గత రెండు సంవత్సరాలలో మూడు విడతలుగా వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం పంపిణీ చేసిందని,మొదటి విడతగా 58.90 లక్షల రూ.లు,రెండవ విడతగా 9.81 కోట్ల రూ.లు,నేడు మూడవ విడతగా 10.49 కోట్ల రూ.లు జిల్లాలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిందని తెలిపారు. మహిళల గౌరవం పెంచేలా ఇందిరా మహిళ శక్తిచీరలను



మిగతా 2లో

# రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా

- ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు తరలిస్తే ఊరుకోం
- రైతులకు బాసటగా బీఆర్ఎస్..
- రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ద్రోహం చేస్తే ఊరుకోము.
- రైతులకు మద్దతు ధర కల్పించాలి
- కోస్గి రైతు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**కోస్గి సూర్య న్యూస్:** కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ధర్నా చేపట్టారు.మంగళవారం స్థానిక శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో రైతులకు మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు

మిగతా 2లో





# మహిళ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహం ప్రారంభం

## - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరు మండలంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రూ. 3.00 కోట్ల నిధులతో నిర్మించిన వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని మంగళవారం వనపర్తి శాసనసభ్యులు, తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తూడిమెగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిడి ఆర్డిఓ ఉమాదేవి, బి.సి. సంక్షేమ శాఖ అధికారి. ముజాహిద్, అడిషనల్ డిఆర్‌డిఓ సరోజ. పెబ్బేరు తహసిల్దార్ మురళిగౌడ్. శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఎంపీడీఓ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీలత, పద్మమ్మ, అక్కమ్మ, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- కోటి 27 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు కోటి 27 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు మహిళలకు మూడుసార్లు వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందన్నారు, గతంలో కోటి పది లక్షల రూపాయల వడ్డీ ప్రభుత్వం మాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు, కల్వకుర్తి, చారగొండ మండల కు చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఒక కోటి 27 లక్షల రూపాయలు వడ్డీ మాఫీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, చారగొండ మండలానికి 20 లక్షల రూపాయలు వడ్డీ ప్రభుత్వం మాఫీ చేసినట్లు తెలిపారు, అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కోట్ల రూపాయలు మహిళలకు అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు, మహిళలు ఆర్థికంగా ఎదుగుతే ఆ కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు, మహిళా సంఘాలకు మండలానికి ఒక పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు, ల్యాండ్ లేకుండా లీజుకు తీసుకొని పెట్రోల్ బంకును ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు, మహిళలు సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖకు విద్యుత్ లో అమ్ముకునే అవకాశం ఉందని సద్వినియం

మిగతా 2లో

## మహిళల గౌరవాన్ని పెంచుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేస్తుందని, గ్రామాల్లో 18 సం.లు నిండిన ప్రతి మహిళకు నేటి వరకు పంపిణీ పూర్తి అవుతుందని తెలిపారు.మహిళలు కుటుంబం బాగు కు ఆదాయం కల్పించే కార్యక్రమాలు,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల రిపేర్ పనులు, మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ లు కుట్టు పని కల్పించినట్లు తెలిపారు. సంఘాలు బాగా పని చేసి కుటుంబ ఆదాయం పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు.తొలుత మహిళాసంఘం సభ్యురాలు పూజిత మాట్లాడుతూ 'బస్సు టికెట్ కొనే స్థితి నుంచి బస్సు యజమానులుగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే' అని అన్నారు. సభ్యురాలు సుమిత్ర మాట్లాడుతూ మహిళలకు ధైర్యంగా జీవించేందుకు అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, డిఆర్డిఓ నర్సింహులు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు విధానాల వల్ల పత్తి, వరి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. రైతులు తాము పండించిన పత్తి పంట అమ్ముకోవడానికి అవకాశం లేకుండా చేసారని 8,100 రూపాయలు పత్తికి మద్దతు ధర ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో రైతులు కేవలం 6,000 రూపాయలకే పత్తిని అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతు క్వింటాల్ మీద 2000 రూపాయలను నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి చేతల్లో నరకం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.60 సార్లు ఢిల్లీకి పోయిన ముఖ్యమంత్రికి పత్తి రైతుల గురించి కేంద్రానికి విన్నవించే అవకాశం రాలేదా అని ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో గెలవడానికి విచ్చలవిడిగా డబ్బులు పంచిన రేవంత్ రెడ్డి పత్తి, వరి రైతులకు కనీస మద్దతు ధర అందించలేకపోతున్నారా అని అన్నారు.కేసీఆర్ ని తిడుతూ బీఆర్ఎస్ ని నిందించడం తప్ప మరో పని చేతకదాని అన్నారు.రైతు సంక్షేమము,రైతుల పట్ల చిత శుద్ధి ఉంటే గ్రామగ్రామాన కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా కోస్గికి మంజూరైన ఇంజనీరింగ్ కళాశాల, కొడంగల్ కు మంజూరైన మెడికల్ కళాశాలలు యధావిధిగా అక్కడే కొనసాగాలని,ఎవరి ప్రయోజనం కోసం రెండు కళాశాలలను హకీం పేట్ కు తరలిస్తున్నావో సమాధానం చెప్పాలని అన్నారు.ఆనాడు రైతులు,బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసింది ఫార్మా కంపెనీలను అడ్డుకునేందుకే కానీ నియోజక వర్గ అభివృద్ధిని కాదని స్పష్టంచేశారు. హకీంపేట్ కూడా కొడంగల్ లో అంతర్భాగమే కాబట్టి అక్కడ అభివృద్ధిని మేము అడ్డుకోమని, ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలు మాత్రం తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. రైతుల, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు యువకులు పాల్గొన్నారు.

## రహదారి పై కారు టాక్టరు 'ఢి' పలువురికి గాయాలు



**మరికల్ సూర్య న్యూస్:** మండల పరిధిలో కన్మనూరు గ్రామానికి వెళ్లే రహదారి మలుపు దగ్గర మంగళవారం నాడు సాయంత్రం కారు, టాక్టరు ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం, ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ పోలీసులు తెలిపారు. ఈ ప్రదేశంలో పలుసార్లు ప్రమాదాలు జరగడం అతివేగమే కారణమని అక్కడక్కడ స్పీడ్ బ్రేకులను అమర్చాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం జిల్లా నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ప్రారంభించారు, ఇట్టి డ్రైనేజీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, గొల్ల కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, నాయకులు రామకృష్ణ, గోవర్ధన్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పియు రూ.75కోట్లతో అభివృద్ధి పనులకు అంకురార్పణ

**- రూ.75 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**- గతేడాది ప్రధానమంత్రి ఉషా పతకం కింద యూనివర్సిటీకి గతేడాది కేంద్రం నుంచి మంజూరైనా రూ. 100 కోట్ల నిధులు**



**మహబూబ్‌నగర్ పీయూ సూర్యన్యూస్:** రూ. 75 కోట్లలో యూనివర్సిటీ లో రూ.35 కోట్లతో ఇంజనీరింగ్ కాలేజీ భవనం, మరో రూ.15 కోట్లతో లా కాలేజీ భవనం, ఇంకో రూ.25 కోట్లతో గర్ల్స్ %డ% బోయ్స్ హాస్టల్ భవనాల నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. ఆ పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పియు వైస్ చాన్సలర్ పాల్గొన్నారు. ఎంపీ అరుణ మాట్లాడుతూ,పాలమూరు యూనివర్సిటీ అభివృద్దే మా లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే యెన్నం ,నేను యూనివర్సిటీ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం ఉషాపథకం కింద విడుదల చేసిన నిధులతో పియులో లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, గైర్ల్స్, బాయ్స్ హాస్టల్ భావనాలకు శంకుస్థాపనలు చేయడం అభివృద్ధికి నంది అన్నారు. యూనివర్సిటీ విద్యార్థినుల కోసం మరో హాస్టల్ భవనం అవసరం ఉందని వర్సిటీ అధికారులు ఎంపీని కోరారు. వారి ప్రతిపాదన ప్రకారం మహిళా హాస్టల్ భవన్ నిర్మానానికి న వంతు కృషి చేస్తానని ఎంపీ అన్నారు. వర్సిటీ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అభివృద్దే మా అభిమతం ఆనాడు నేను మంత్రిగా ఉన్నప్పటి నుంచి మహబూబ్ నగర్ అభివృద్ధికి నావంతు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ లో అన్ని రకాల అభివృద్ధి జరిగేలా చూస్తాను అన్నారు. పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో రాణించాలి అన్నారు.లా కాలేజీని లొకల్ విధ్యార్థులు సధ్వినియోగం చేసుకోవాలి అన్నారు.

## శ్రీ. కురుమూర్తి స్వామి దేవస్థాన పరిసరాలలో బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండలం శ్రీ. కురుమూర్తి దేవస్థానం పరిసరాలలో మంగళవారం రెండు కొత్త బస్సు సర్వీసులకు సంబంధించి ఆత్మకూరు వయా కొత్తపల్లి, దుప్పల్లి, అమ్మపూర్, పేరూర్, కౌకుంట్ల మీదుగా హైదరాబాద్ వరకు ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసును వనపర్తి వయా కొత్తకోట, కొత్తపల్లి, దుప్పల్లి, అమ్మాపూర్, చిన్నచింతకుంట, వడ్డేమాన్, దమగ్నాపూర్, రాంపూర్ గేట్, లంకాల, నర్వ, పాతర్ చెడు, మక్తల్ పల్లె వెలుగు బస్సు సర్వీసును దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులుజి. మధుసూధన్ రెడ్డి జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చాలా గ్రామాలను కలుపుతూ, పలు రకాల బస్సు సర్వీసులు ఉండేవని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా బస్ సర్వీస్ లను నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, చాలా గ్రామాలను కలుపుతూ నేడు రెండు బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి చైర్మన్లు గోవర్ధన్ రెడ్డి కథలప్ప మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహి మూద్ పర్దిపూర్ వెంకటేష్ సురేష్ శేఖర్ భరత్ కుమార్ రెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : బీరం గీత బుచ్చిరెడ్డి కాంగ్రెస్ నాయకులు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి చొరవతో మన పెద్దూరు గ్రామంలో తెలకపల్లి మండలంలో మంగళవారం లబ్ధిదారులకు స్లాబు బిల్లులు1,40,000/- చొప్పున ఈదుల పద్మమ్మ, తుమ్మోజు మణెమ్మ జంగం పార్వతమ్మ, బీరం వనజ, ఈ నలుగురి లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో జమ అయినాయి మరియు గోడల స్తాయి బిల్లులు పడిన లబ్ధిదారులు1,00,000/ఒక లక్ష చొప్పున మొళ్ళ కృష్ణవేణి, కొత్తపల్లి పద్మమ్మ, పడిగే వెంకటమ్మ, గోడలు స్థాయి బిల్లులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినాయి ఇప్పటివరకు పెద్దూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు.28. మందికి స్లాబ్ వరకు బిల్లులు జమ అయినాయిమరియు.32. మందికి గోడలు స్థాయి వరకు బిల్లులు పడినాయి.33. మంది. వరకు బేస్మెంట్ బిల్లులు పడినాయి పెద్దూరు గ్రామానికి సుమారు రూ. 1,20,00000 ఒక కోటి 20 లక్షలు వరకు ఇండ్ల బిల్లులు వారి ఖాతాలలో జమ అయినాయిలబ్ధిదారుల తరఫున పెద్దూరు గ్రామం తరపున మన నేత ఎమ్మెల్యే కూచుకుల రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు గ్రామ లబ్ధిదారులు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారుమొదలు పెట్టని లబ్ధిదారులు తొందరగా ఇల్లు కట్టుకొని ప్రభుత్వం చేత ఐదు లక్షల వరకు లబ్ధి పొందగలరని కోరుతున్నాము.

## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం సూర్య:** మదనాపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. మహిళ సంఘాల మాదిరిగానే 15 నుండి 18 ఏళ్ల కిశోర బాలికల కోసం అదేవిధంగా 60 ఏళ్ల పైబడ్డ వారికోసం ప్రత్యేకంగా సంఘాలు ఏర్పాటు చేసి, వారిని ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. తదనంతరం ఆశ వర్కర్లకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో తహసిల్దార్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని కోరారు, విద్యుత్ లేక ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేస్తుందని మనం ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థితిలో ఎదగాలని మహిళలకు సూచించారు, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారన్నారు, పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఏపీఎంలు అవగాహన కల్పించడం లేదని మండిపడ్డారు, సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అధికారులకు ఎంతైనా ఉందన్నారు, ప్రజలకు అవగాహన కల్పించకపోవడం తోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు, తమకు ఓటు వేసి గెలిపించిన కల్వకుర్తి ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకూడదని ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలని ఎమ్మెల్యే సూచించారు, అధికారులు కూడా బాధ్యతగా తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిపే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా కల్వకుర్తి లోని ప్రభుత్వ పాఠశాలల మరమత్తులకు ఒక్క స్కూలుకు 10 లక్షల చొప్పున 50 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివరించారు. ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, అనంతరం మహిళలకు ఎమ్మెల్యే చెక్కును పంపిణీ చేశారు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజమాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటరాములు, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, భూపతిరెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రమ కాంత్ రెడ్డి, మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, మసూద్, రేష్మ బేగం, ఏపీఎంలు చంద్రయ్య, శ్రీదేవి, యువ నాయకులు దున్న సురేష్, పడకంటి వెంకటేష్, మహిళలు తదితరులు ఉన్నారు.

## కళాశాల విద్యార్థులకు యోగాసన శిక్షణ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పతంజలి యోగ సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అల్వాల అర్జున్ గౌడ్ విద్యార్థులకు యోగ వివిధ రకాల ఆసనాలు ధ్యానం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు ఏకాగ్రతతో చదవడానికి మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటానికి యోగా ఎంతో దోహదం చేస్తుందని వారు తెలిపారు. విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన, ఒత్తిడి తగ్గింపు, ఏకాగ్రత పెంపు లక్ష్యంగా ప్రాణాయామం, తాడాసనం, భుజంగాసనం వంటి ఆసనాలు నేర్పించారు. యోగ సాధనను రోజువారీ అలవాటుగా పెట్టుకోవాలని అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ



**వంగూరు సూర్యన్యూస్:** మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ మహిళా సంఘాలఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు క్యామమల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికై ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే.రవి నాయక్



**కోయిలకొండ సూర్యన్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (కానుగు బండ తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ) కే .రవి నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న కానుగుబండ తండా గ్రామపంచాయతీ లోని ఇందిరామ్మ మహిళా శక్తి చీరలను మహిళలకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను తండాలో గిరిజన మహిళలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ సందీప్, రాజా, ధనరాజ్ కమల్ సింగ్ గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది

### - మాజీ ఎంపిటిసి వట్టెం స్వప్న శివ కుమార్



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండలం చిన్న వడ్డేమాన్ గ్రామములో దేవరకద్ర ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి అదేశాల ప్రకారం ఇందిరా మహిళ శక్తి చీరాలను పంపిణి చేసిన దమగ్నాపూర్ మాజీ ఎంపీటీసీ వట్టెం స్వప్న శివకుమార్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం నిరంతరము కృషి చేస్తుందని ఆమె తెలిపారు మహిళలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమరేష్,యూత్ అధ్యక్షుడు ప్రిన్స్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మరియు మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు .

# సాతాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - రైతు పంట మా ప్రభుత్వం బాధ్యత : యువనేత శివ రాజేశ్వరరావు

### - ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ కాంగ్రెస్ యువ నాయకుడు శివ రాజేశ్వరరావు హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనాయకుడు శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యం ఒక్క గింజ కూడా వృథా కావొద్దు. కోత తర్వాత ఆరబెట్టుకుని సజావుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వం పూర్తి మద్దతుతో కొనుగోలు చేస్తుంది. రేవంతన్న నాయకత్వంలో రైతుల కోసం ప్రత్యేక చర్యలు, స్పష్టమైన మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులే నమ్ముకునే భరోసా ప్రభుత్వం అన్నారు. మోడల్ మండలంగా పెద్దకొత్తపల్లిని తీర్చిదిద్దడమే లక్ష్యం. రైతులు, మహిళలు యువత అందరికీ సమాన ప్రాధాన్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. సాతాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం గ్రామ రైతులకు పెద్ద ఊరటనిచ్చింది అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు చంద్రయ్య, బద్య నాయక్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, కుందేల నగేష్, సాయి గౌడ్, పీ. రాము, శవకుల రాజు, అరిపల్లి కురుమయ్య, మహిళా సంఘ సభ్యులు, రైతులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

## జీఓ 46 బీసీల హక్కులను కాలరాయడమే

### - పియు బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప



**మహబూబ్నగర్ పీయూ సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు తో మంగళవారం జీవో నెంబర్ 46 పై నిరసన వ్యక్తం చేశారు. పీజీ బ్లాక్ నుండి మెయిన్ గేట్ వరకు నిరసన ర్యాలీ తీసి యూనివర్సిటీ మెయిన్ గేట్ దగ్గర జీవో నెంబర్ 46ను చింపివేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఇది బీసీలను రాజకీయంగా అణిచివేసే ప్రయత్నం అన్నాడు ఇప్పుడైనా బీసీ వర్గాలు మేల్కొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని లేదంటే మరోతరం అగ్రవర్ణ ఆధిపత్య కొరలకు బలవుతుందని అన్నారు. పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ ,దాదాపు 80 సంవత్సరాలుగా బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత పనికిరాని జీవో నెంబర్ 9 తెచ్చి చల్లని చట్టాన్ని చేసి హైకోర్టులో ఇంకా వాదనలు ఉండగానే ఈ జీవో నెంబర్ 46 ని తీసుకురావడం బీసీలను మోసం చేసే ప్రక్రియ అన్నాడు. బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప బీసీలకు పార్టీ పరమైన రిజర్వేషన్లు వద్దు రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలన్నాడు జీవో నెంబర్ 46 వల్ల పాత రిజర్వేషన్లు మాదిరిగా బీసీలకు కేవలం 28 శాతం మాత్రమే దక్కుతుంది కావున బిసి వర్గాలు తీవ్రంగా నష్టపోతాయి కాబట్టి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ,జీవో నెంబర్ 46 ను వెనక్కి తీసుకోవాలని లేదంటే జరిగే పరిణామాలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం ప్రధాన నాయకులు మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందజేత



**కొత్తకోట రూరల్‌సూర్య:** బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42% పెంచుతామని బీసీలను నమ్మించే ప్రయత్నం చేసినప్పటికీ పార్లమెంట్లో చట్టం కాకుండా బీసీలకు న్యాయం జరగదని అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ పెంపుకై రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చారు కనుక పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ పై ప్రస్తావించి చట్టబద్ధతకు సహకరించాలని బీసీలకు ఐక్య వేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ డీకే అరుణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాములు యాదవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అనేక నూతన చట్టాలను తీసుకువస్తూ ఎస్సీ ఎస్టీ బీసీల మహిళలకు పెద్దపీట వేస్తూ పరిపాలన జరుగుతున్నాందున బీసీ ల న్యాయమైన వాటా కోసం బీసీ లు అనేక ఉద్యమలు చేస్తున్నారు. కాబట్టి బీసీల గొంతుకై పార్లమెంట్‌లో ప్రస్థావించాలని వినతిపత్రం అందించికోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటన్న గౌడ్,భీమన్న నాయుడు, కొత్త గంగాధర్, హొటల్ కురుమూర్తి, గట్టు యాదవ్, శివశంకర్ విజయ్ కుమార్ ఎల్ఐసి తిరుపతయ్య, రామకృష్ణ యాదవ్, జహంగీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థ వీడింది

### - భారత్ మాల మెగా కంపెనీ వారు బింగి దొడ్డిలో నూతన పాఠశాల ప్రారంభం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. గ్రామంలోని పాత పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, విద్యార్థుల భద్రత దృష్ట్యా నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఐదు గదులు పూర్తి మొదటి దశలో ఐదు తరగతి గదుల నిర్మాణం వేగంగా పూర్తి కావడంతో, విద్యార్థిని విద్యార్థులను నేటి నుంచి కొత్త గదులలోకి ప్రవేశపెట్టడం జరిగింది. మెరుగైన వాతావరణంలో, ఎలాంటి భయం లేకుండా చదువుకునే అవకాశం దక్కడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి కృషి చేసిన నాయకులకు, అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బహుళ పార్టీల నేతల భాగస్వామ్యం ఈ నూతన పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొనడం విశేషం. బీజేపీ అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివప్ప, బీఆర్ఎస్ (గతంలో టీఆర్ఎస్) నాయకులు వెంకటన్న మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఎంపిటిసి చిన్న రాముడు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మిగిలిన గదుల నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని నాయకులు కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



**కోడేరు. సూర్యన్యూస్:** మండలంకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి .రాఘవేంద్ర అనే విద్యార్థి రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల గద్వాలలో నిర్వహించిన 69వ ఎస్.జి. ఎఫ్ క్రీడలలో అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈనెల 26 నుంచి పెద్దపల్లి జిల్లా నంది మేడారంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థికి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వై సుధారాణి, మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు - కృష్ణయ్య మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పెద్దకొత్తపల్లి తహసీల్దార్ సుడిగాలి పర్యటన

### - కల్వకోలు గ్రామంలో భూ సమస్యలపై విచారణ



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలో మంగళవారం తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు కల్వకోలు గ్రామంలోఆకస్మిక పర్యటన నిర్వహించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.తహసీల్దార్ శ్రీనివాసులు గ్రామంలోని ముఖ్య సర్వే నంబర్లు రెండువందల ముప్పై ఒకటి, రెండువందల ముప్పై రెండు, రెండువందల ముప్పై మూడు, అరవై ఏడు, నలభై తొంభై ఒకటి, నలభై తొంభై రెండుప్రాంతాలను సందర్శించి, భూముల స్థితిగతులను పరిశీలించారు. భూవివాదాలు, పెండింగ్ దరఖాస్తులపై దరఖాస్తుదారుల నుంచి నేరుగా వివరాలు సేకరించారు. అవసరమైన సూచనలను అధికారులకు అందజేసి భూసమస్యలను వేగంగా పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ అధికారి శివకృష్ణ, జెడ్పీ సిబ్బంది దుర్గాప్రసాద్, శిరీష పాల్గొన్నారు. గ్రామస్తులు మధు, ఏసన్న, బిచ్చన్నగౌడ్ తదితరులు తహసీల్దార్ పర్యటనకు హాజరయ్యారు. ఇదే సందర్శనలో భాగంగా తహసీల్దార్ పెద్దకొత్తపల్లి మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని సిబ్బందికి సూచించారు.తహసీల్దార్ శ్రీనివాసులు సుడిగాలి పర్యటన గ్రామంలో రైతులకు ఆత్మస్థైర్యాన్ని కలిగించింది.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పైబెల్ట్ విరాళంగా అందించిన రాజు



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఏయుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు శు బెల్ట్ టైల కొరకు ఒక లక్ష రూపాయల అచ్చంపేట పట్టణానికి చెందిన ఎస్ రాజు ఏయుపిఎస్ ఉపాధ్యాయు లకు విరాళంగా అందించారు. అంతేకాకుండా ప్రతిరోజు విద్యార్థులు తాగడానికి అందిస్తానని వారు పేర్కొన్నారు. పాఠశాలలకు పాఠశాల విద్యార్థులకు షూ టై బెల్ట్ కొనుగోలు కోసం విరాళా అందించిన దాత రాజుకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## మోగిన స్థానిక నగారా

### - తొలి విడతలోనే నవాబుపేట

**నవాబుపేట్ సూర్య న్యూస్:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది..తెలంగాణ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. వచ్చేనెల మూడువిడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. కాగా నవాబుపేట మండలం తొలివిడతలో 42గ్రామ సర్పంచులకు, 354వార్డుల ఎన్నికలు జరగనున్నాయి. కాగా ఈనెల 27నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు.మండల వ్యాప్తంగా కొల్లూరు, చౌడూరు, పోమాల, గురుకుంట, నవాబుపేట, కొండాపూర్, కారుకొండ, కూచూర్, ఇప్పటూర్, లింగంపల్లి గ్రామపంచాయతీలలో నామినేషన్లను స్వీకరిస్తారని,వచ్చేనెల 11వ, తేదీన ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఎన్నికల నిర్వహిస్తామని, మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

# శృతిమించుతున్న సివిల్ సప్లయ్ అధికారి ఆగడాలు

- నచ్చినవారికి ఒక రూల్.. నచ్చకపోతే మరో రూల్
- కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని జిల్లా అధికారి
- ఒక్కరినే టార్గెట్‌చేస్తూ కేసులునమోదుచేస్తున్న వైనం
- అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్.రాచాల యుగంధర్ గౌడ్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారి ఆగడాలు శృతిమించుతున్నాయని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ రకరకాల కారణాలతో డిఎస్ఓపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని అనేకమంది అవినీతి అధికారులపై బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకున్న కలెక్టర్ డీఎస్ఓపై మాత్రం ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు.వరి ధాన్యానికి సంబంధించి గతంలో కూడా అనేక నిజాలు వెలుగు చూశాయని, ధాన్యం అట్టడుగులో ఉండడం, బకాయిలు అధికంగా ఉండడం వంటి కారణాలతో సివిల్ సప్లయ్ శాఖ జిల్లాలో పూర్తిగా భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొందన్నారు.2022-23 రబీకి సంబంధించి రూ.436 కోట్ల విలువగల యాక్షన్ ప్యాడి జిల్లాలో ఉందని, అనేకమంది డిడిలు కట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కేబినెట్‌సబ్ కమిటీ ధర నిర్ణయించకపో వడంతో డీడీలు కట్టడం లేదన్నారు. అదేవిధంగా పావని రైస్ మిల్ యజమానితో దాదాపు రూ. కోటి 24 లక్షల విలువగల యాక్షన్ ప్యాడి ఉందనే నెపంతో అతనిపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ వ్యక్తి 62 లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి చెక్కులు కూడా సివిల్ సప్లయ్ అధికారులకు ఇవ్వడం జరిగిందని, ధర నిర్ణయించిన తర్వాత మిగిలిన అమౌంట్ కూడా కట్టడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిపై కేసులు పెట్టడానికి కారణం ఏంటో చెప్పాలన్నారు. అధికారుల ఉద్దేశం రికవరీ చేయడమా? లేక రికవరీ చేయకుండా అక్రమ కేసులు పెట్టడమా? అని ప్రశ్నించారు.జిల్లాలో రూ.436 కోట్లు బకాయి ఉన్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదో డిఎస్ఓ సమాధానం చెప్పాలన్నారు.టెండర్ ప్యాడిపై ఎలాంటి యాక్షన్ తీసుకోవద్దని హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలను సైతం డీఎస్ఓ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. తనకు అనుకూలంగా ఉండే మిల్లర్లకు ధాన్యం కేటాయిస్తూ జిల్లాలో తన సొంత చట్టాన్ని డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ అమలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిజాయితీపరుడిగా పేరు తెచ్చుకున్న కలెక్టర్ తక్షణమే డీఎస్ఓ అవినీతిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, లేదంటే డిఎస్ఓ అవినీతి మరకలు కలెక్టరుకు కూడా అంటుకునే ప్రమాదం ఉందన్నారు.ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు అస్కని రమేష్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, బీచుపల్లి, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కల్చరల్ పోటీలకు ఎంపికైన జడ్చర్ల ఉపాధ్యాయులు





**జడ్చర్ల సూర్య న్యూస్:** అఖిల భారత సివిల్ సర్వీసెస్, తెలంగాణా సచివాలయ ఉద్యోగ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కల్చరల్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన జడ్చర్ల ఉపాధ్యాయులు. ఈనెల 6, 7 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కల్చర్ పోటీల్లో జడ్చర్ల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, వాయిద్య సంగీతం, గాత్ర సంగీతం, లఘు నాటికల విభాగాలల్లో ఈ పోటీలు నిర్వహించగా జడ్చర్లకు చెందిన ఉపాధ్యాయ బృందం లఘునాటిక విభాగంలో పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జడ్చర్లకు చెందిన ఉపాధ్యాయులు లఘునాటిక విభాగంలో భువనవిజయం నాటిక ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో శ్రీకృష్ణదేవరాయలు గా చక్రవర్తుల వేంకట రమణాచార్యులు, అల్లసాని పెద్దన గా పూదత్తు కృష్ణమోహన్, నంది తిమ్మన గా మల్యాచి రాఘవేంద్రాచారి, ధూర్జటి గా రత్నశేఖర్ కల్వోజు, తెనాలి రామకృష్ణుడుగా భాస్కర్ యలకంటి, రామరాజ భూషణుడు (భట్టు మూర్తి)గా గుంత శ్రీనివాసులు, పింగళి సూరనగా రాసమల్ల నర్సిములు, అయ్యల రాజు రామభద్రుడుగా బందారపు నిమ్మయ్యగౌడ్, మాదయగారి మల్లనగా దార్ల రాఘవేంద్రాచార్యులు, నరసకవిగా నరేష్ గౌడ్ సురగౌని, కవి శిఖామణిగా అలకుంట అనంతరాములు నాటికను ప్రదర్శించి సూపర్లను ఆకట్టుకున్నారు. జాతీయస్థాయిలో ఎంపికైనందున జడ్చర్ల పట్టణవాసులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### - మున్సిపల్ కమిషనర్ శశిధర్



**ఆత్మకూర్ /మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి వివరాలు, వార్డు ఆఫీసర్లకు తెలియచేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహనిర్మాణ పథకం, ఇందులో ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించబడు తుంది అని తెలిపారు. ఈ పథకం ముఖ్యఉద్దేశాలు మరియు ప్రయోజనాలు, ఆర్థిక సహాయం సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు అని తెలిపారు. స్థలం లేనివారికి: ఇంటి స్థలం కేటాయించడంతో పాటు 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు అని అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి సాధారణ లబ్ధిదారులతో పోలిస్తే వీరికి అదనంగా 1 లక్ష సాయం, అంటే మొత్తం 6 లక్షల సాయం అందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమంలో పాల్గొన్నవారికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించబడుతుందనీ తెలిపారు. ఈ పథకం ముఖ్య లక్ష్యం రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో అర్హులైన పేదలకు 20 లక్షల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు.అర్హత ప్రమాణాలు ముఖ్యంగా లబ్ధిదారుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన శాశ్వత నివాసి అయి ఉండాలి. కుటుంబం దారిద్ర్య రేఖ దిగువన లేదా ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందినదై ఉండాలనీ పేర్కొన్నారు. ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారూ,లబ్ధిదారులకు సొంత పక్కా ఇల్లు ఉండకూడదు, గుడిసె లేదా తాత్కాలిక ఇల్లు (గడ్డి, మట్టి గోడలతో నిర్మించిన) ఉన్నవారు కూడా అర్హులే. అద్దె ఇంట్లో ఉంటున్నవారు కూడా అర్హులే అని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతు మహిళలు కూడా లబ్ధిదారులుగా పరిగణించబడతారు అని పేర్కొన్నారు. ఇంటి మంజూరు సాధారణంగా మహిళ పేరు మీదే జరుగుతుంది, అని తెలిపారు,దరఖాస్తు మరియు ఎంపిక ప్రక్రియ ఈ పథకానికి దరఖాస్తులను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'ప్రజా పాలన' కార్యక్రమం ద్వారా స్వీకరించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేందుకు గ్రామ/వార్డు సభల ద్వారా జాబితాలను సిద్ధం చేస్తారనీ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులను సంప్రదించి తుది లబ్ధిదారుల జాబితాను ఖరారు చేస్తారనీ అని అన్నారు. మొదటి విడతలో సొంత స్థలం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారు,గృహ నిర్మాణ ప్రమాణాలు,ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండాలి. ఇందులో ప్రత్యేకంగా కిచెన్ (వంట గది), బాత్‌రూమ్ ఉండాలి. ఇల్లు ఆర్‌సీసీ రూఫ్‌తో (పక్కా పైకప్పు) నిర్మించాలి. ఈ పథకం గురించి మీకు మరింత సమాచారం కావాలంటే, ఉదాహరణకు, మీరు లబ్ధిదారుల జాబితా లేదా చెల్లింపు విధానం గురించి తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వార్డు అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన పనులనుసక్రమంగా నిర్వర్తించిన రెవెన్యూ అధికారులను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అభినందించారు. మంగళవారం ఆయన జిల్లాలోని ఆయా మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. భూభారతి, సాదా బైనమా, భారత్ మాల తదితర పనులను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేసినందుకు తహసిల్దార్ ఎల్లన్నతో పాటు రెవిన్యూ సిబ్బందిని ప్రశంసించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిభూ సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజల మన్నన పొందుతారని ఆయన తెలిపారు. జిల్లాలోని సి.సి. కుంట మండల తహసిల్దార్ కార్యాలయం ఎలాంటి పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో రెవెన్యూ అధికారులు సమన్వయంతో పూర్తి చేయడం పై తహసిల్దార్ కె ఎల్లన్నను శాలువాతో జిల్లా అదనపు కలెక్టర్ సత్కరించారు. సన్మానించిన వారిలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి అమేర్ అహ్మద్ జూనియర్ అసిస్టెంట్లు విష్ణు శివకుమార్ కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు జిపిఓలు రాములు చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కిసాన్ మోర్చా



**గోపాలపేట సూర్య:** గోపాలపేట రేవల్లి మండలాల్లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాకాసి అరవింద రెడ్డి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం నాడు సందర్శించారు గోపాలపేట మండలం చాకలి పల్లి, బుద్ధారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించారు అదేవిధంగా రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి హాజరయ్యారు రైతులతో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు లావు రకం వడ్లను కేంద్రాలలో కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుడం లేదని ఒకవేళ కాంట అయినప్పటికీ రైస మిల్లు వాళ్లు దించుకోవడం లేదని రైతులు తెలిపారు లారీలు అవసరం మేరకు పంపడం లేదని రైతులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు సీనియర్ నాయకులు కుమారస్వామి కృష్ణ జన్మలు పరశురాం, శ్రీశైలం పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపనోత్సవాలు

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని ఫతేపూర్ మైసమ్మ అమ్మవారి ఆలయ ఆవరణంలో నూతనంగా ప్రతిష్టాపన చేస్తున్న ధ్వజస్తంభోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ధ్వజస్తంభ దాత కట్ట సంతోష్ కుమార్,ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు దాన్యాదివాసము, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ హరలింగం, ఈఓ నరసింహులు,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,ఆలయ మాజీ చైర్మన్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, లోకిరేవు వెంకటేష్ గుప్తా,నాయకులు నారాయణ రెడ్డి,బక్క బాలయ్య, మైనుద్దీన్, రమేష్ గౌడ్, శంకర్ నాయక్, ఆలయ పూజారులు,ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గదుల కొరతతో విద్యకు ఆటంకం

- పాఠశాలలోనే రహదారి ఏర్పాటు ఘోరం.
- వంటగది లేక ఆరుబయట చెట్లకిందనే వంట ఏర్పాటు.
- అంగన్వాడి, ప్రైమరీ స్కూల్, హై స్కూల్ ఒకే చోట.
- తప్పని తిప్పలుగా మారిన విద్యార్థుల బోధన.
- కాంపౌండ్ వాల్ లేక ఇక్కట్లు.
- బాత్ రూమ్ లేక ఆరుబయటకు వెళ్తున్న విద్యార్థులు.
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలి.
- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.





**కె.టి.దొడ్డి సూర్య న్యూస్:** మండలంలోని ఇర్కిచేడు గ్రామంలో విద్యార్థులు చదివే పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థుల బోధనకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని, పాఠశాల అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తిష్ట వేశాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య ముఖ్యమని, అలాంటి విద్య కోసం విద్యను అభ్యసిస్తున్న పేదవిద్యార్థులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలో అనేక రకాల సమస్యలు తిష్ట వేశారని తెలిపారు. పదవ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలో గదుల కొరత తీవ్రతరంగా ఉండడంతో విద్యార్థుల ఒకే చోట ముడిపడడం చాలా కష్టతరమైందని, గ్రామంలో అనుకూలంగా ఉన్న ప్రభుత్వ స్థలానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ స్కూల్, అంగన్వాడి పాఠశాలలు కూడా మూడు ఒకేచోట ముడి పడడంతో పాఠశాల ఇరుకునకు గురైందని, విద్యార్థుల ప్రామాణికాన్ని బట్టి, తరగతి గదులను పెంచుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీలకు బాత్రూం లేక మూత్ర విసర్జనకు బహిర్భూమికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, వెంటనే బాత్రూం లను నిర్మించాలని కోరారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాల ఆవరాన్నే రహదారిగా ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వంట గదులు లేక చెట్ల కింద ఆరుబయట వంట వార్పు చేయడం ద్వారా వర్షాకాల సమయంలో కష్టతరమైన పనిగా మారిందన్నారు. కావున వెంటనే గదుల కొరతను తీర్చి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో రాజకీయ నాయకులు కక్షపూరితంగా పాఠశాల విద్య,అభివృద్ధిపై రాజకీయం చేస్తున్నారని, అలాంటివి అలాంటి దురాలవాటును మానుకోవాలని హెచ్చరించారు. అంగన్వాడి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యల పరిష్కారం కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు సుభాష్, విజయ్, గొర్ల తిమ్మప్ప, రమేష్,సుదర్శన్,గ్రామ నాయకులు జయప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న రుణాలను సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఫలితంగా మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో సేర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అట్టహాసంగా జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలికి గుర్తింపు, గౌరవం ఉండాలని ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ, వచ్చిన ఆదాయాన్ని పొదుపు చేస్తూ కుటుంబ అవసరాలకు వినియోగిస్తుండడంతో కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదుగుతున్నారని కొనియాడారు. పిల్లల పెళ్లిళ్లు చేయడానికి, ఇంటి నిర్మాణాలకు, ఇతర కుటుంబ అవసరాలకు గతంలో ప్రైవేట్ వ్యక్తులతో అప్పులు చేసి వడ్డీలు కట్టేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తున్న వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు ఆస్కారమేర్పడిందన్నారు. ఇదివరకు కరువు కాటకాలకు నిలయంగా ఉన్న గద్వాల ప్రాంతంలో ప్రస్తుతం సాగునీరు పుష్కలంగా ఉండడంతో మంచి పంటలు పండుతున్నాయని, ఆ పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మహిళల ద్వారానే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పమని, అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేలా మహిళలు తీసుకున్న రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని, రూ.10 కోట్లకు అధిపతులు కావాలని ఆకాంక్షించారు. మహిళలు అభివృద్ధి చెందితేనే వారి గ్రామాలు, జిల్లా, రాష్ట్రం కూడా ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తుందన్నారు. మహిళలకు వివిధ వ్యాపార రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు గద్వాలలో మహిళ శిక్షణ కేంద్రం నిర్మాణంలో ఉందని, రెండు నెలల్లోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు. సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకెళ్తోందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ గత శనివారం గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సందర్భంగా పలువురు మహిళా సంఘాల సభ్యులు వడ్డీ లేని రుణాలు కావాలని కోరారని, ప్రభుత్వ నిర్ణయంతో త్వరగానే సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాకు మొత్తం 4724 సంఘాలకు రూ.5.10 కోట్ల వడ్డీ లేని రుణాలు రావడం జరిగిందని, ఇదివరకు కూడా వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల్లో లేని మహిళలను కూడా సంఘాల్లో చేర్పించి ప్రతి ఆడపడుచు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. మహిళలు పెట్రోల్ బంకుల, సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహణతో కూడా సంపాదించే అవకాశాన్ని కలిగించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి బస్సులు కొనుగోలు చేసేందుకు జిల్లాలోని మూడు మండలాల మహిళా సంఘాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన మండలాలకు కూడా త్వరలోనే బస్సులు కొనుగోలు చేసేందుకు సహకరిస్తామన్నారు. ఈ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లోను మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, జిల్లాలోని ఆయా పాఠశాలల్లో రూ.10 కోట్లకు పైగా నిధులతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లోను ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం గర్వకారణమన్నారు. అనంతరం గద్వాల నియోజకవర్గ వర్గానికి సంబంధించి 2248 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రూ.2.28 కోట్ల విలువైన చెక్కును ఎమ్మెల్యే కలెక్టర్ తో కలిసి ఆయా మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు, డిపిఎం లు సలోమి, అరుణ, ఆయా మండలాల మహిళ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది
## మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్** : మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగపూర్ విష్ణు అన్నారు. గ్రామంలో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెళ్లకు పంపిన చీరలను రేవంతన్న కానుకగా అందజేశారు.గ్రామంలోని 60 మహిళా సంఘాలకు చెందిన 600 మంది మహిళలకు చీరలు అందజేయడం గ్రామంలో పండగ?వాతావరణాన్ని సృష్టించింది. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సామాజిక, ఆర్థికంగా మహిళలకు బలాన్నిస్తున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు బీరం సుదర్శన్ రెడ్డి, శాతాని మహేశ్వర భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల నాగబాబు, మహిళా సంఘ అధ్యక్షులు జానమ్మ, ఎల్లమ్మ, బుక్ కీపర్లు గండు వెంకటయ్య, పడాల నీలావతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేట నియోజకవర్గంలోని మహిళలకు కోటి
## 79 లక్షల వడ్డీ లేని రుణాలు జమ



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారాయణపేట నియోజకవర్గంలోని 4 మండలాలకు ఒక కోటి 79 లక్షల 217 రూపాయల వడ్డీలేని రుణాలు 2136 మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ఆదేశాల మేరకు ఆయన చెక్కును అందజేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతు మొత్తం 2136 సంఘాలకు గాను 1,79,00,217 రుణాలు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు.మహిళల ఆత్మగౌరవం లో పాటు ఆర్థిక సుస్థిర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ది ఓ మొగులప్ప, డైరెక్టర్ శరణప్ప,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవ రెడ్డి, డిసి ఎం మాసన్న, జిల్లా మహిళా సమాఖ్య ప్రతిని ధులు అరుంధతి, సుజాత, అంజమ్మ నాలుగు మండ లాల ఎ పిఎంలు, ఎన్. నారా యణ, అంజిలయ్య , వెంకట చారి, చెన్నప్ప,సిసిలు శ్రీని వాస్, అశోక్, లక్ష్మి, సుగు ణ ,హనుమంతు, నాలుగు మండలాల మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు సంఘా ల సభ్యులు పాల్గొన్నారు.

## పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో తాత్కాలిక రోడ్డు మరమ్మతులు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రోడ్డు మరమతు పనులను మంగళవారం చేపట్టినట్లు ఆర్టీసీ కంట్రోలర్ రాములు తెలిపారు. గత కొంతకాలంగా బస్టాండు లోపలికి బస్సులు వెళ్లాలంటే గుంతల రోడ్డు గా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల భారీగా వర్షాలు రావడంతో గుంతలు గుంతలుగా ఏర్పడి బస్సులతో పాటు ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి డిఎం దృష్టికి తీసుకెళ్లగా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని సూచించారు .దీంతో ఆర్టీసీ డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్, గుత్తేదారుతో జెసిబి ద్వారా పనులు చేపట్టినట్లు కంట్రోలర్ ఎస్. రాములు తెలిపారు. గుంతల వద్ద కంకర మట్టి పోసి చదును చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ లో శాశ్వత రోడ్డు పనులు చేపడతామని, వీటికి నిధులు కూడా మంజూరైనట్లు ఆయన తెలిపారు. అప్పటివరకు తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేశారు. రోడ్డు బాగు కావడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో తీవ్ర అన్యాయం.

### - మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య.

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తామని చెప్పి బీసీలను నెట్టేట ముంచిందని ప్రభుత్వం పై మండిపడ్డారు. జీవో నెంబర్ 9 ద్వార బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి, జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బిసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్ లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ, 13 శాతానికి కుదించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగమైన బీసీలను ఆ నగదొక్కే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శణం ఈ రిజర్వేషన్లు అని ఆయన అన్నారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు ,నాయకులు, బీసీలు గుర్తించాలని ఎముక జంగయ్య పేర్కొన్నారు.



## ఆడబిడ్డ వివాహానికి అండగా పెద్దకొత్తపల్లి నాయి బ్రాహ్మణ సంఘం
## గాయత్రి వివాహానికి రూ.5,000 సాయం

### - సంఘం సేవలు ప్రశంసనీయం మండల ప్రజలు

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సామాజిక బాధ్యత అంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించాలి అనే సందేశాన్ని పెద్దకొత్తపల్లి మండల నాయి బ్రాహ్మణ సంఘం మరోసారి నిలబెట్టింది. ముష్టిపల్లి గ్రామానికి చెందిన సంఘ సభ్యుడు మురళి కుమార్తె గాయత్రి వివాహం నిమిత్తం సంఘం తరపున రూ.5,000 ఆర్థిక సాయం అందజేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మన సంఘంలో సభ్యులై ఉండి ఆడబిడ్డకు పెళ్లి చేస్తే ఎవ్వరు ఒంటరిగా ఉండరు. సంఘం తరపున ఐదు వేల రూపాయల అండ నిలుస్తుంది. ఇది కేవలం సహాయం కాదు మన సంప్రదాయానికి, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు.త్యాగరాజు నాయి బ్రాహ్మణ సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు మండలంలోని ఇతర సంఘాలకు ఆదర్శంగా మారాయని, సభ్యుల ఆర్థిక భద్రత కోసం తీసుకుంటున్న నిర్ణయాలు సామాజిక చైతన్యాన్ని పెంచుతున్నాయని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నిరంజన్, కోశాధికారి జంపుల నిరంజన్, ప్రచార సభ్యులు శేఖర్, హుస్సేన్, గౌరవ సలహాదారులు కరణం పంతులు, లింగం, సభ్యులు సుధాకర్, శ్రీను, సత్యనారాయణ, మల్లేష్, మహేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్ణయంతో రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్రమైన అన్యాయం.
## బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరేష్ యాదవ్.

**అచ్చంపేట సూర్య న్యూస్ :** ప్రభుత్వ నిర్ణయంతో బీసీ రిజర్వేషన్లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరేష్ యాదవ్ అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని అచ్చంపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల గురించి ఏదైతే ప్రభుత్వం ఇచ్చినటువంటి స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు బీసీలకు ఇంతకు ముందున్న రిజర్వేషన్ల కంటే ఇప్పుడు తగ్గించి ఇవ్వడం జరిగిందని, జిల్లాలో 460 సర్పంచ్ స్థానాలకు గాను కేవలం బీసీలకు 61 శాతం మాత్రమే ఇవ్వడం జరిగిందని. ఎస్టీలకు 133 స్థానాలు, ఎస్సీలకు 85, స్థానాలు అన్ రిజర్వ్ కింద 181 స్థానాలు, చూపించడం జరిగిందని, ఈ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది 42% ప్రకారం చూసుకుంటే దాదాపు 150 పైసలు స్థానాలు రావాలని, బీసీలకు 23% ప్రకారం చూసుకున్న 101 స్థానాలు రావాలి మరి ఏ ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు ఇచ్చారని, ప్రభుత్వం ఒక్కసారి సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఒకపక్క ప్రభుత్వం 42 శాతం బీసీలకు పార్టీ పరంగా ఇస్తామన్నారు పార్టీ పరంగా లేదుని, అసలు ఉన్నదానికంటే తక్కువగా ఇవ్వడం జరిగిందని, ఈ విషయంలో బీసీ సంఘాలు మండిపడతాయి. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ మండలంలో ఐదు గ్రామాలు కుమ్మరోన్పల్లి ఉంగరంపల్లి కల్మ లోనిపల్లి ప్రశాంత్ నగర్ తిరుమలపూర్ గ్రామాలలో ఎస్టీ ఓటర్లు లేరు ఎస్టీ జనాభా లేదు. ఈ గ్రామాలలో ఎస్టీ రిజర్వుడు చేయడం జరిగిందని. ఇది ఏ విధంగా చేశారో ఒకసారి అధికారులు పరిశీలన చేయాలని. ఏదైతే కులగలను జరిగిందో ఆ గ్రామాలలో కులగల ప్రకారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని, చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ అంశంపై ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీఎఫ్ స్టేట్ సెక్రటరీ డాక్టర్ నారామోని నరేష్ యాదవ్, బీసీ సంఘం నాయకులు అజయ్ యాదవ్, వెంకటేశు శివశంకర్ శ్రీశైలం, వెంకటాచారి, అరవింద్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో అండగా నిలిచిన చిన్ననాటి పదో తరగతి స్నేహితులు.
## హార్ట్అటాక్‌తో బాధపడుతున్న ప్రేమాచారికి రూ.90,000 సహాయం.
## అభినందించిన మండల ప్రజలు, నాయకులు

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలోని 1996%-%97 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు మరోసారి నిజమైన మానవత్వం అంటే ఏమిటో చాటి చెప్పారు. అదే బ్యాచ్‌కు చెందిన ప్రేమాచారి ఇటీవల గుండెపోటుకు గురవగా, అత్యవసరంగా స్టెంట్ వేసి తరువాత ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి వచ్చింది. కుటుంబం భారీ వైద్య ఖర్చులతో సతమతం అవుతున్న వేళ స్నేహితులు ముందుకొచ్చారు.మన స్నేహితుడు కష్టాల్లో ఉన్నప్పుడు మనం నిలబడకపోతే స్నేహం విలువ ఏముంది అన్న భావంతో పదో తరగతి మిత్రులు ఒక్కొక్కరు ఒక చేయి వేసి మొత్తం రూ.90,000 సాయం అందించారు. ఈ ఆర్థిక సహాయం ప్రేమాచారి కుటుంబానికి ఊరటనిచ్చింది. ఆపదలో అండగా నిలవడం, మనిషికి మనిషి అవసరం అవడం ఈ బ్యాచ్ చూపించిన సేవ నిజంగా సమాజానికి ఆదర్శం ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పెద్దకొత్తపల్లి లిటిల్ బర్డ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘుపతి రెడ్డికి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శివారెడ్డి, లక్ష్మీనరసింహ, గడ్డం మల్లికార్జున్, ఎం.డి. నజీర్, అరుణ తదితర స్నేహితులు కలిసి ప్రేమాచారిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ప్రేమాచారి కుటుంబం కళ్లల్లో నీళ్లు తెప్పించిన ఈ స్నేహం కష్టాల్లో తోడు ఉంటేనే స్నేహం పరమార్థం అన్న మాటను నిలబెట్టిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



## జిల్లా ఎస్పీ కార్యాలయంలోలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్‌కర్నూల్ జిల్లాకు కేటాయించినటువంటి నూతన ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జిల్లా ఎస్పీ మంగళవారం కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి జిల్లా ఎస్పీ ఆఫీసులో పనిచేసే ఆఫీసర్స్‌కి మరియు సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు డిసిఆర్బి సిఐ ఉపేందర్ రావు,%ాది ×ా×% పర్వతాలు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత త్వరగా భూభారతి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కరించాలి. జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** సాధ్యమైనంత త్వరగా భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. అమరేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూభారతి దరఖాస్తులను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు లేని దరఖాస్తుల పరిష్కారానికి ఉన్న వాటిని త్వరగా పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో తరుణ్, సూపరిండెంట్ శ్రీనివాసులు, ఆర్ ఐ రామస్వామి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయం



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలపరిధిలోని జమ్మిస్తాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కార్యకర్త కాకునూరి రాజు ప్రమాదవశాత్తు తన సొంత గుడిసె కాలిపోవడంతో అందులో ఉన్న నిత్యవసర వస్తువులు బీరువా ఫ్యాను టీవీ వంట సామాగ్రి అన్ని ధ్వంసం అయ్యాయి బాధ్యత కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి మాజీ జిల్లా గ్రంధాల సంస్థల చైర్మన్ మాధవరం హనుమంతరావు పరామర్శించి ఆర్థిక సహాయం కింద పదివేల నగదు మరియు ఒక బ్యాగు బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆ గ్రామం మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు భగవంతురావు విష్ణువర్ధన్ రెడ్డి తెలకపల్లి మాజీ ఉపసర్పంచ్ కృష్ణ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర కల్వట్లను వెంటనే విస్తరింప చేయాలి



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలకేంద్రం సమీప దూరంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టును వెంటనే విస్తరింప చేయాలని వాహనదారులు ప్రజలు అధికారులను కోరుతున్నారు తెలకపల్లి నుంచి లింగాల మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై గల కల్వర్టు ఇరుకుగా మారి వాహనదారుల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది తెలకపల్లికి కిలోమీటర్ దూరంలో ప్రమాదకర కల్వర్టు నెలకొంది, తెలకపల్లి లింగాల ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా అధికారులు, గుత్తేదారు కుమ్మక్కై రోడ్డు వెంట కొన్ని చోట్ల కల్వర్టులను విస్తరణ చేయకుండా వదిలేశారు ఫలితంగా ప్రస్తుతం తెలకపల్లి సమీపంలోని ఒక కల్వర్టు విస్తరణకు నోచుకోక ఇరుకుగా మారి రాక పోకలకు ప్రమాదకరంగా మారింది రహదారి వెంటా నిత్యం వాహనాల రద్దీ నెలకొని ప్రమాద సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి కల్వర్టు సమస్యపై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు నిమ్మకు నీరెత్తిన విధంగా పోవడాన్ని ప్రజలు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి కల్వర్టును విస్తరించి వాహనాల రాకపోగలకు జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కోయిల్‌కొండ సూర్యన్యూస్:** గ్రామ గ్రామాలలో ఉన్న అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 65 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లు, 41 మంది అర్హులైన లబ్ధి దారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధి దారులకు అందించారు. ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ రాజాగణేష్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, కేశవాపూర్ రాము నాయక్, రవినాయక్, జగన్, యాదవ్ కుమార్, పి.శేఖర్, రామస్వామి, గౌస్, కడావత్ బాల్ రాజ్ , మోదీపురం గోవిందు, అంకిళ్ల రాజశేఖర్ రెడ్డి, రవి యాదవ్ ,తారా సింగ్, మహేందర్ నాయక్, పవన్ గౌడ్ సందీప్, నారాయణరెడ్డి, శ్రీను, అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని రాచాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచాల శ్రీనివాసులు, బోయజైన్, తదితర కార్యకర్తలు మంగళవారం కొత్తకోటలో జరిగిన బీజేపీ దేవరకద్ర విస్తృత స్థాయి సమావేశంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డిల సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్ఠతకు పాటుపడాలని డీకే అరుణ వారిని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు గట్టు మల్లేష్, మండల అధ్యక్షుడు బోయ రమేష్, మండడి అశోక్ రెడ్డి,సురేందర్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ రంజిత్, హరికృష్ణ, శ్రీనివాసులు, మల్లేష్ గట్టు, శివ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ టిబి సుఖ వ్యాధులపై అవగాహన



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వై ఆర్ జి కేర్ సంస్థ ఆధ్వర్యంలో అడ్వకేసి సమావేశంలో హెచ్ఐవి ఎయిడ్స్ టీబీ సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు 18 నుండి 60 సంవత్సరాల గలవారు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు ఏ ఎన్ సి వారు ఎవరైనా పాజిటివ్ అయితే ఈ సంస్థకు ఇన్ఫర్మేషన్ ఇస్తే పి పి టి సి టి వారికి సమాచారం ఇచ్చి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి లేకుండా ఉండటానికి సహాయం చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చాంద్ పాషా డాక్టర్ కృష్ణకుమారి ఏఎన్ఎం ఆశా వర్కర్లు వై.ఆర్.జి కేర్ సంస్థ డిఆర్పి శ్రీకాంత్ రెడ్డి జోనల్ సూపర్వైజర్ రామకృష్ణ సి ఎల్ డబ్ల్యు ఎస్ శివాని భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

## లక్ష్మీపూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట మండల్ లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం మహిళాశక్తి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ఎమ్మెల్యే గారి వ్యక్తిగత సల హాదారుడు చిట్టెం మాధవ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప్ప, ఆర్టీవో మెంబర్ పోషలా రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూ దన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేటలో నేడు శ్రీవల్లి దేవాసేన సుబ్రహ్మణ్యం స్వామి కల్యానోత్సవం



**నారాయణ పేట టౌన్‌సూర్యన్యూస్:** నారాయణపేట పట్టణంలోని సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా బాపునగర్ హనుమాన్ దేవాలయంలో భక్తులు సామాల వారి కుటుంబికుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.ఉదయం 6గంటలనుండి మధ్యాహ్న 1గంటలవరకు శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు సామాల మాణిక్యప్ప శ్రీనివాస్ అజయ్ లక్ష్మి నారాయణ తెలిపారు భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## మహిళల అభ్యున్నతికి కృషి : మార్కెట్ కమిటీ చైర్మన్



**ఆత్మకూర్/ మేజర్‌న్యూస్:** మహిళల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం మహిళా సమైక్యల ద్వారా వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయలక్ష్మి, భాజన్న, జగన్, కురువవిష్ణు, ఉపేందర్ గౌడ్, శ్రీకాంత్, వడ్ల రాములు, కురువ జంగన్న, మున్నూరు శ్రీనివాసులు, కురువ వెంకటన్న, కుమ్మరి అంజి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ



**ఆత్మకూర్/మేజర్ న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం 9వ వార్డులో నాగలక్ష్మి రేణుక ఇద్దరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది ఈ సందర్భంగా అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు చెల్లిస్తుంది అని మొదటుగా బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారికి లక్ష రూపాయలు చెల్లిస్తుంది కావున లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జహాంగీర్, జమాల్ ,జుబేర్, ఎల్ఐసి మైనుద్దీన్, వార్డ్ ఆఫీసర్లు అశోక్ దయానంద్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హత్య రాజకీయాలను మానుకోవాలి.

### - మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడు కుటుంబాన్ని పరామర్శించిన గొంగళ్ళ రంజిత్ కుమార్.



**కె.టి. దొడ్డి సూర్య న్యూస్ :** మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న బీమ రాయుడు మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని నిందితులు ఎవరున్నా సరే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈరోజు మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, సుభాష్,గొర్ల తిమ్మప్ప, సుదర్శన్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ఆరబెట్టడానికి ప్రత్యామ్నాయ ప్రదేశాలు వాడాలి

### - జిల్లా ఎస్పీ.సునీత రెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** రైతులురోడ్లపై ధాన్యం పోయకుండా, ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ఆరబెట్టాలని, ప్రజల ప్రాణాలు కాపాడడం అందరి బాధ్యతని జిల్లా ఎస్పీ.సునీత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించక వాహనాలు ధాన్య కుప్పలకు ఢీకొని ప్రాణాలు కోల్పోతున్నఘటనలుమనందరినీ కలచివేస్తున్నాయని అన్నారు. రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడంవల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని తెలిపారు. రైతులు బావులు, ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు.

## రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. వరి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు రైతు వేదికల ద్వారా సరఫరా చేస్తున్న సబ్సిడీ వరి విత్తనాలను మరికల్ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్ తెలిపారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు వేదికలో రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్ మాట్లాడుతూ 27 క్వింటాలు మంజూరయ్యా అన్నారు. 575 సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు పరుశురాం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, వీరన్న, రామన్ గౌడు, హరీష్ కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రావుల



**పెబ్బేరు సూర్యన్యూస్:** వనపర్తిజిల్లా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన మేకల కృష్ణయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డికి ఆ విషయం తెలుపగా వెంటనే మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం. రాజశేఖర్ ఎద్దుల సాయినాథ్, మేకల గోవింద్, మద్దిలేటి, శివరాజు, చిన్న రాములు, బాల కురుమూర్తి, రాజు, మేకల రాముడు, సత్యం, పెద్ద రాముడు, మూర్తి ఉన్నారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ మధు సూధన్ నాయక్

**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండలంలోని రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఇప్పటికీ 53 కోట్ల రూపాయల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. 19 కోట్ల 32 లక్షల నగదును రైతుల ఖాతాలో జమ చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా నగదును వేగవంతంగా రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వరి కొనుగోలు చేస్తామని, వరి ధాన్యం తూకాలు వేసిన తర్వాత రైస్ మిల్లులకు ధాన్యంతో వెళ్లే వాహనాలకు రవాణా ఖర్చులు రైతులు భరించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారైన తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్, ఆర్ఐలు తిరుపతయ్య, అమేర్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ లు శివకుమార్, విష్ణు, కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు, జిపిఓలు సిబ్బంది ఉన్నారు.

# సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

### - ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకోవాలి

### - అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘాలు



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి.నరసింహ ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ డిమాండ్ చేశారు. ఆల్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టుల పేరుతో కార్మికులకు అవసరం లేకున్నా హెల్త్ టెస్టులు చేస్తున్నదని,టెస్టులు చేయించుకోకపోతే లేబర్ కార్డు తొలగిస్తామని కార్మికులను బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని హెల్త్ టెస్టులు చేస్తున్నారని దీని ద్వారా ప్రైవేట్ కంపెనీలకు ఒక కార్మికునికి టెస్ట్ చేస్తే 3250 రూపాయలు వెల్ఫేర్ బోర్డు నిధులను అప్పనంగా ఇస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు 500 కోట్ల రూపాయల కార్మికుల నిధులను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పారని విమర్శించారు. ఫలితాలు వచ్చిన తర్వాత ఎటువంటి మందులు ఇవ్వడం లేదని,అటువంటప్పుడు టెస్టులు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. ఈ విధంగా ప్రభుత్వము కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి ఇవ్వకున్నా,సెస్సు ద్వారా కార్మిక సంక్షేమానికి చేరిన నిధులను సైతం అక్రమ మార్గాలలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీంలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలని కోరారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రవేట్ బీమా కంపెనీలకు అప్పగించిన అవినీతి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1996 కేంద్ర కార్మిక చట్టం ప్రకారం 60 సంవత్సరాల పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్స్, గృహ వసతి,అడ్డాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని,నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించి,బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దీర్ఘకాల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేర్ నరసింహ, నాయకులు కోళ్ల ఆంజనేయులు, సీతారాం, శ్రీనివాస్ బైనీ జమ్మన్న, మల్లె పువ్వు జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులలో, ఎటిఎంల వద్ద లావాదేవీలు చేసే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి



**నారాయణ పేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట సిఐ శివ శంకర్ ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లులు జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద, ఎటిఎంల వద్దఉన్న ప్రజలను, బ్యాంకు అధికారులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బ్యాంకుల వద్ద కస్టమర్లు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ డ్రా చేసుకొని ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎంలో వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తంలో డబ్బులు డ్రాచేసే సమయంలో, ఇంటికి తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలోఅయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ తెలిపారు.

## మీడియా వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లో మీడియా వర్సెస్ పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా కొనసాగింది. ఇలాంటి క్రీడా పోటీలు సామాజిక సమన్వయం, క్రీడాస్ఫూర్తి, స్నేహబంధాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని ఈ క్రికెట్ మ్యాచ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించి కొద్ది సేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఎస్పీ మాట్లాడుతూ "పోలిస్, మీడియా రెండూ సమాజానికి సేవ చేసే ముఖ్యమైన రంగాలు అని, ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు పరస్పర అర్థం చేసుకునే స్వభావాన్ని, టీమ్ స్పిరిట్‌ను మరింత పెంచుతాయి" అని అన్నారు. అయితే టాస్ గెలిచిన మీడియా జట్టు నిర్ణీత 8 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేశారు. అనంతరం 45 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పోలీసు జట్టు 6 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో మీడియా టీమ్, పోలీస్ టీమ్‌లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాయి. ప్రేక్షకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్, %ఞూ=ా వీణ% రషీద్ ,సిఐ శివ శంకర్, డీ పీ ఆర్ ఓ రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఎస్.ఐ. నరసింహ, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికలు, మహిళల భద్రతపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు : షీ టీమ్.




**గద్వాల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు, వాటిని ఎలా గుర్తించాలి, వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఇట్టి విధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు, మహిళల భద్రత, గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఎం. తేజస్విని, కానిస్టేబుల్ దివ్య వాణి, కాలేజీ ప్రిన్సిపాల్ పార్వతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సంపత్ కుమార్ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్



ఐజ సూర్యన్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అయిజ పట్టణానికి, అలాగే అయిజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఈ సందర్భంగా నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి ఆలయంలో ధ్వజారోహణం



పెబ్బేరు సూర్య న్యూస్ : అయోధ్యలో రామ మందిరం పూర్తయిన సందర్భంగా అయోధ్యదేవాలయంలో ధ్వజారోహణం చేయడం శుభ పరిణామం స్వాగతిస్తూ అందులో భాగంగా మంగళవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణ చేసిన అనంతరం షిరిడి సాయి సేవా సమితి సభ్యులు పెబ్బేర్ లోని శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ధ్వజారోహణం చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ నవంబర్ 25 తేదీని పురస్కరించుకొని ధ్వజారోహణం చేయడం జరుగుతుందనీ వారు తెలిపారు. అయోధ్యలో రామ మందిరం పూర్తిచేసుకుని ధ్వజారోహణం చేసుకున్న పర్వదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలోని ప్రజలందరూ తమ తమ ఇళ్లపై కాషాయ జెండాను ఎగరవేయాలని వారు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో షిరిడి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి



ఆత్మకూరు/ మేజర్ న్యూస్: ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మధుమతి రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 14 పోటీలలో ఎంపికైనట్లు మండల విద్యాధికారి బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సంతోష, కోచ్ ఖాదర్, విద్యార్థి మధుమతి పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉన్నత పాఠశాలలో ముక్త్ భారత్ కార్యక్రమం



దామరగిద్ద సూర్యన్యూస్: మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన కిషోర్ బాలికలందరికీ రక్తహీనత వలన కలిగే నష్టాలను మరియు పోషకాహారం యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి పి నారాయణ మరియు ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు వెంకటేష్, కిష్టమ్మ, కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వాతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడితో అవస్థలు



నవాబుపేట్ సూర్య న్యూస్: మండలంలోని హన్మసానిపల్లిలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో,నీళ్ల కోసం నానా అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు.కాగా ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాజేష్ ను వివరణ కోరగా మిషన్ భగీరథ పైప్ లైన్లు పనిచేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని,ప్రస్తుతం గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ ద్వారా ప్రజల అవసరాలకు నీరు అందిస్తున్నామని,త్వరలోనే మిషన్ భగీరథ పైప్ లైన్ల మరమ్మత్తులు చేపడతామని ఆయన అన్నారు.

## రేవల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన డి.ఎస్.పి వెంకటేశ్వర్లు.



రేవల్లి సూర్య న్యూస్ : రేవల్లి మండల పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా డిఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్లో ఉన్న ఎఫ్ఐఆర్ వివరాలు, శాంతిభద్రతలకు సంబంధించిన రికార్డులను, లాకప్ లను, పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, సమర్థవంతమైన గస్తీ నిర్వహణ చేయాలని, ముఖ్యంగా మహిళలు బాలికలపై జరిగే నేరాల విషయంలో వేగంగా స్పందించాలని, స్టేషన్ పరిధిలో నేర తీవ్రత తగ్గించాలని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనఖీ కార్యక్రమంలో ఎస్ఐ రజిత ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 27న ఉచిత మధుమేహం మరియు చిన్న పిల్లల మెగా వైద్య శిబిరం

నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్: నారాయణపేట మండలంలోని శ్యాసన్ పల్లి గ్రామంలో ఈ నెల 27న వైద్యనిపుణులు గండె సునిది కార్తీక్ దంపతుల పర్యవేక్షణలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ్ పేట్ ఆధ్వర్యంలో ఉచిత మాదుమోహం, చిన్న పిల్లల మేఘా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సరిత భట్టాడ్,పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయన భాట్టాడ్,జాన్ చైర్మన్ గండే ఉమాకాంత తెలిపారు. ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఉచిత చిన్నపిల్లల వైద్య శిబిరం తోపాటు ఉచిత మధుమేహ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు గ్రామ ప్రజలు తండాల ప్రజలు ఈశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కిసాన్ మోర్చా జిల్లా నాయకులు.



రేవల్లి సూర్య న్యూస్: వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కిసాన్ మోర్చా జిల్లా నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లావు రకం ధాన్యం కొనుగోలు, మిల్లింగ్, లారీల కొరత వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యఅతిథిగా రాకాసి లోక్నాథ్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్ రెడ్డి మంగళవారం రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లావు వడ్ల కొనుగోలు చేయడంపై అధికారులు మొగ్గు చూపుతున్నారని, కాంట పూర్తయినప్పటికీ రైస్ మిల్లులు యజమానులు ధాన్యాన్ని దించుకోవడానికి నిరాకరిస్తున్నారని, అవసరానికి తగ్గట్టుగా లారీలను సరఫరా చేయకపోవడం వల్ల ధాన్యం తరలింపు ఆలస్యం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం దిశగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, సీనియర్ నాయకులు కుమారస్వామి, కృష్ణ, జమ్ములు, పరుషరామ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## క్రికెట్ స్టేడియంకు స్థల సేకరణ పూర్తి

కోడేరు, సూర్య న్యూస్ : మండల కేంద్రంలో స్పోర్ట్స్ ఆట స్థలం కావాలని ఎన్నో సంవత్సరాలుగా క్రీడాకారులు,విద్యార్థులు అనేకసార్లు విన్నవించుకోగా నేడు క్రీడాకారుల కల సాకారమైందని పలువురు అన్నారు. నేడు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టుదలతో, అదేవిధంగా కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు కృషితో నేడు కోడేరు మండలానికి సర్వేనెంబర్ 356 లో 5 ఎకరముల భూమిని క్రికెట్ ఆట స్థలానికి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ తో జీవో పాస్ చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇట్టి క్రికెట్ ఆటస్థలాన్ని మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు సమగ్ర పరిశీలనతో స్థల సేకరణ జరిగినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇట్టి విషయం తెలిసిన కోడేరు మండల క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడే ధ్వజస్తంభ ప్రతిష్ట







రాజోలి సూర్య న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో వెలసినటువంటి పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట ఆలయ ప్రారంభోత్సవం బుధవారం సమయం ఉదయం తెల్లవారుజామున గంటల 7-45 నిమిషములకు అమ్మవారి ధ్వజ స్తంభమును నిలబెట్టడం జరుగుతుందని కావున గ్రామ పెద్దలు రైతు సోదరులు ప్రజలు మరియు అందరూ కలిసి పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభం పూజా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ పెద్దలు తెలియజేయడం జరిగింది.

## ఊట్కూర్ గణేష్ నిమజ్జన అల్లర్ల కేసులో నిందితులందరికీ విముక్తి

ఊట్కూర్ సూర్య న్యూస్ : ఊట్కూర్ మండల కేంద్రంలో 2017లో గణేష్ నిమజ్జనం సందర్భంగా చోటుచేసుకున్న అల్లర్ల కేసులో కీలక మలుపు తిరిగింది. ఎనిమిదేళ్లుగా సాగిన ఈ కేసులో నిందితులపై మోపిన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, రచ్చ, దాడులు తదితర సెక్షన్లపై విచారణ పూర్తిచేసిన మహబూబ్‌నగర్ జిల్లా న్యాయస్థానం, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నది ఏమిటంటే, నిందితులపై మోపిన ఆరోపణలకు సరిపోయేంత స్థాయిలో సాక్ష్యాలు, ఆధారాలు లేవని, అందువల్ల ఆరోపణలు నిరూపించబడలేదని తీర్పు ఇచ్చింది. దీంతో 2017 గణేష్ నిమజ్జన అల్లర్ల కేసుకు చట్టపరమైన ముగింపు లభించింది. తీర్పు వెలువడిన వెంటనే నిందితులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విచారణలో నిమజ్జన సమయంలో చోటుచేసుకున్న అపార్థాలు, గందరగోళం, సంఘటనపై స్పష్టత లేమి వంటి అంశాలు బయటపడగా, నిందితుల తరఫున న్యాయవాదులు సమగ్రంగా వాదనలు వినిపించారు. కేసులో మొత్తం 26 నిందితులు ఉండగా, వారిలో ఇద్దరు కమ్మరి సుదర్శన్, బడకలి వెంకటేష్ మరణించారు. మిగిలిన 24 మంది నిందితులను న్యాయస్థానం నిర్దోషులుగా ప్రకటించింది.

## రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ



నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్: నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో యాసంగి సీజన్ కు సంబంధించి రైతులకు 40 శాతం సబ్సిడీ పై వరి విత్తనాలు ఆర్ ఎన్ ఆర్ -15048 , 25 కిలోల బస్తాల జాతీయ ఆహార భద్రత పథకం లో భాగంగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మండల వ్యవసాయ అధికారి దినకర్, మాధవ రెడ్డి, పోషల్ రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికా రులు రాజేష్, అనిల్ కుమార్, అంజమ్మ, సుధాకర్, బి అనిల్ కుమార్, రైతులు కోట్ల మధుసూదన్ రెడ్డి, శరణప్ప, నీలి వెంకటేష్, ఆలుగడ్డ రవి, రాములు, తిరుమలప్ప తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
26 నవంబరు 2025

# కల్వరాల గ్రామంలో మహిళా సంఘాలకు చీరల పంపిణీ కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, మండల %ఐూావీ% మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు



**వీపనగండ్ల సూర్య న్యూస్ :** కల్వరాల గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 700 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులకు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ , వీపనగండ్ల మండల %ఐూావీ% మద్దిలేటి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. డిసెంబర్ 9 వ తేదీ వరకు ప్రతి మహిళ సంఘం సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుంది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు పాటిమిని నాగేశ్వరమ్మ, పెబ్బేటి తిరుపతమ్మ, బుక్ కీపర్ మధుగని నాగయ్య ,కట్ట వరప్రసాద్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి

## మండల విద్యాధికారి పి మురళీకృష్ణ



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చాలామంది పేదరికంలో ఉన్న విద్యార్థులు చదువుచున్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం అనే లక్ష్యం తో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి నియోజకవర్గములో సామాజిక బాధ్యత నిధులనుండి మండలమునందలి ప్రభుత్వ పాఠశాలలోని చదువుతున్న 2900 మంది విద్యార్థులకు టై బెల్ట్ మరియు షూ పంపిణీ చేశారు అట్టి టై బెల్టు షూ లను మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట నందు మండల విద్యాధికారి పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో 220 మంది విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు లేని సందర్భం నుండి నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకమైనటువంటి ల్యాబ్స్, వసతులతో కూడిన భవనాలు ఆటస్థలము, విద్యార్థులకు కావాల్సినవి 1 రూపాయి కూడా ఖర్చు లేకుండాఎన్నో సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఒక ప్రణాళికబద్ధంగా విద్యార్థులు చదువుకోవాలని ఒక లక్ష్యంతో ఎదగాలని మండల విద్యాధికారి విద్యార్థులకు తెలియజేశారు పాఠశాలలో ఎన్జీసి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కల సంరక్షణ సేవ్ ఎనర్జీ అనే అంశంపై డ్రాయింగ్ పోటీలలో విజేతులైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు వెంకటేష్ ,కృష్ణయ్య మండల రిసోర్స్ పర్సన్ విజయసింహ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం నిరంతరం తపించే మన ప్రజా ప్రభుత్వం. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత మహిళల కోసం 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో రూ. 304 కోట్లు జమ చేయడం జరిగిందని,మహిళలకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా బ్యాంకు లింకేజీ రుణాలు ద్వారాఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు,అచ్చంపేట నియోజకవర్గం స్వయం సంఘాల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నర్సాయా యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, బల్మూరు మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మహిళా నాయకులు సుశీల ,మరియు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మహిళలు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్లు కల్పించాకే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలి!

- కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు పచ్చి మోసం: బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య
- జీవో నెం. 46 ను తక్షణమే వెనక్కు తీసుకోవాలి
- బీసీల పట్ల రాహుల్, రేవంత్ రెడ్డిలకు చిత్తశుద్ధి లేదు: బీఆర్ఎస్ విమర్శ



**ఐజ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలను రిజర్వేషన్ల పేరుతో మోసం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోట ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, చివరికి జీవో నెం. 46 ను తీసుకొచ్చి బీసీలకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ముఖ్య హామీలన్నీ పచ్చి మోసాలేనని ఆరోపించారు వాటిలో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో మోసం.అభయ హస్తం మేనిఫెస్టో నాటకం.బీసీలకు ప్రతి సంవత్సరానికి సబ్ ప్లాన్ పేరుతో రూ. 20 వేల కోట్లు కేటాయింపు పచ్చి మోసం.కాంట్రాక్టులలో వాటా హామీని విస్మరించడం.బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కపట నాటకం ఆడుతున్నారని పల్లయ్య ధ్వజమెత్తారు. కోర్టు తీర్పులను సాకుగా చూపించి రేవంత్ రెడ్డి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి బలహీన వర్గాల పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదని, అందుకే ఏనాడు పార్లమెంటులో బీసీ బిల్లు అంశాన్ని లేవనెత్తలేదని, ప్రైవేట్ బిల్లు కూడా పెట్టలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఢిల్లీలో ధర్నాల పేరిట డ్రామాలు ఆడుతున్నారని, కానీ తెలంగాణ ఎంపీలు లోక్‌సభలో బీసీ బిల్లును ప్రస్తావించలేదని తెలిపారు.కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంతవరకు పోరాడుతుందని, కాంగ్రెస్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు ఎండ కడుతుందని కురువ పల్లయ్య హెచ్చరించారు. జీవో 46 పై ఊరూరా గళం ఎత్తేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మైబు, అల్లం నరసింహులు, పులికల్ భీమన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డిఎంహెచ్ఓ డాక్టర్ జె సంధ్యా కిరణమై



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణమై సందర్శించి. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి ఆల్ ప్రోగ్రామ్స్ పై రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీహెచ్సీ సాధారణ డెలివరీల యందు, ఓపి సేవలు, ల్యాబ్ మరియు ఫార్మసీ అన్ని సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అందరూ సమయపాలన పాటించి విధుల యందు అప్రమత్తంగా ఉండాలని సందర్భంగా తెలిపారు. అంతేకాక, మాత శిశు సంరక్షణ సేవలు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింత తల్లులు , ప్రభుత్వ ఆసుపత్రులకు డెలివరీకి వెళ్లేటట్టు మోటివేషన్ చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించవద్దని. అదేవిధంగా ఎన్సీడీ స్క్రీనింగ్ 30 సంవత్సరాల పైబడిన వారందరికీ స్క్రీనింగ్ నిర్వహించి ఆన్లైన్ చేయాలని మిగిలిన నాలుగు నెలలలో ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని సందర్భంగా తెలిపారు. ఒక్కొక్క సబ్ సెంటర్ యొక్క డెలివరీలను అడిగి తెలుసుకున్నారు. మొదటి ప్రైమ్ మినిస్టర్ నందు టార్గెట్ ప్రకారంగా నమోదు చేయాలని, పిఎన్సి విజిట్లు చేయాలని తెలిపారు. టీబి,లేప్రోసి, మరియు పాలియేటి ఒకేర్ క్యాన్సర్ పేషెంట్ల యొక్క జాబితా నందు ఉన్న వారిని జిల్లా ఆస్పత్రులకు పంపితే అక్కడ ట్రీట్మెంట్. నమోదు చేసుకుని సేవలు అందిస్తారని సందర్భంగా తెలిపారు, అదేవిధంగా జిర్యాట్రిక్ సేవలు, 60 సంవత్సరములు పైబడిన వారు వృద్ధులను జిల్లా ఆసుపత్రిలో 20 పడకల వసతులు ఉన్నాయని ఏ ప్రాబ్లం వచ్చిన అక్కడికి రెఫర్ చేయాలని సందర్భంగా తెలిపారు. ప్రతి ప్రోగ్రాం నందు 100% లక్ష్యాలను పూర్తి చేసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సందర్భంగా తెలిపారు. అనంతరం పిహెచ్సి నందు ప్రతి వార్డును సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఇట్టి రివ్యూ మీటింగ్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది. శరణ్య,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఎస్ టి ఎస్ రమేష్, సూపర్వైజర్లు, సత్యమ్మ,వెంకటేష్, నాగమ్మ ఎం పి హెచ్ ఈ ఓ శేఖర్, ఎం ఎల్ హెచ్ పి స్టాఫ్, అనిరుద్, అనూస, రుక్మిణి,ఫార్మసిస్ట్ భిక్షపతి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు.. పాల్గొన్నారు.

# దేవరకద్ర లో విస్తృతంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం : దేవరకద్ర మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జియంఆర్ మధుసూదన్ రెడ్డి. మండలంలోని మొదటగా బశవాయపల్లి గ్రామంలో బిటి రోడ్డు శంకుస్థాపనకు విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి గారికి గ్రామస్తులు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా డప్పు మేళాలతో మహిళలతో స్వాగతం పలికి ఘనంగా బిటి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన శ్రీకారం చుట్టారు.అనంతరం అటునుండి.గద్దె గూడెం గ్రామంలో 1కోటి 20లక్షల నిధులతో గద్దె గూడెం నుండి కోటకద్ర వరకు బీటీ రోడ్ నిర్మాణామ్.అదేవిధంగా చిన్న రాజమూర్ గ్రామంలో .2 కోట్ల రూపాయల నిధులతో చిన్న రాజమూర్ నుండి వయా నాగన్న పల్లి.బొల్లారం వరకు బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన మరియు నాగరం వద్ద 60 లక్షల నిధులతో నాగరం నుండి దాడి తాండ వరకు బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన. ఇలా విస్తృతంగా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి శంకుస్థాపన కార్యక్రమాలను. ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి నిర్వహించారు.వారి వెంట. మండల అధికారులు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి .డీఈలు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజలి రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి.నాయకులు. ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలి.

- దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కాలరస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడాన్ని సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ ఉపసహరించుకొని వరకు కార్మికుల పోరాటాలను ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాల్ కార్మికులచే మంగళవారం సమావేశం నిర్వహించారు నేడు బుధవారం దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు భాగంగా అచ్చంపేట పట్టణంలో జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాయడం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజలు కార్మికుల అభిప్రాయాలు లేకుండా పార్లమెంట్లో నూతన చట్టాలను తీసుకొస్తూ అమలు కోసం చర్యలు చేపట్టడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికీ కార్మికులు ఎనిమిది గంటల పని చేస్తుంటే వచ్చే కార్మిక చట్టాల్లో 12 గంటలు పని చేయాలని నిబంధనలు తీసుకురావడం సంఘం పెట్టుకొని హక్కు లేకుండా కనీసం వారి యొక్క హక్కులను అడిగేటటువంటి పరిస్థితి లేకుండా కేంద్ర ప్రభుత్వం చేయడానికి తప్పు పట్టారు. అచ్చంపేట పట్టణంలో రేపు జరిగే నిరసనలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్, విద్యార్థి సంఘం నాయకులు సయ్యద్, మున్సిపల్ కార్మికులు సాయిలు, గంగయ్య, చంద్రమ్మ, వెంకటమ్మ, బాలమ్మ,తిరుపతయ్య, పవన్, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## మాజీ సర్పంచ్ కృష్ణయ్య



**కోయిలకొండ సూర్యన్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు డాక్టర్లు మెరుగైన వైద్యం అందించాలని మాజీ సర్పంచ్ కృష్ణయ్య తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన కోయిలకొండలో నీగ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహబూబ్నగర్ శ్రీ హర్షన్యూరో సైకా యాట్రిక్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్మోన్ హెల్త్ ఎడ్యుకేషన్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ఎండి అజారుద్దీన్. అక్షర హెల్త్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ సున య్యా పర్వీన. డాక్టర్ ప్రవీణ్ కుమార్. డాక్టర్ మురళి. డాక్టర్ శ్రీనివాస్ రాజ్. సిబ్బంది రవి. విద్యాసాగర్. రామచంద్రయ్య. పాండురంగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నుకలిసిన ఎస్పీ సునీత



**సూర్య,వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీత మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురు జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పాత్ర కీలకమని అన్నారు.

# ఎడివెల్లి గ్రామంలో గుర్తు తెలియని పాము లేదా పురుగు కాటుతో రైతు మృతి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని ఏడవెల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని పాము లేదా పురుగు కాటు కారణంగా ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు. పిర్యాదుదారు సుజాత తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త సాయిలు (36) ఈనెల 19న పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరాడు. రాత్రి కుటుంబ సభ్యులతో భోజనం చేసి నిద్రపోయాడు. మరుసటి రోజు ఉదయం 6 గంటల ప్రాంతంలో మేల్కొనకపోవడంతో భార్య మేల్కొలిపే ప్రయత్నం చేసింది. అయితే ఆయన స్పృహలో లేరు. వెంటనే మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యుల సూచన మేరకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 24న సాయంత్రం సాయిలు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. పొలంలో లేదా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని పాము లేదా పురుగు కాటు కారణంగా తన భర్త మరణించాడని సుజాత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- తెలుగింటి ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ**

**- ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి**



**దేవరకద్ర సూర్య న్యూస్ :** తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ. కార్యక్రమానికి శ్రీకారం చూడుతూ నేడు దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా. చీరలు పంపిణీ చేస్తున్నామని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామన్నారు, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. మహిళ సంఘాల మాదిరిగానే 15 నుండి 18 ఏళ్ల కిశోర బాలికల కోసం అదేవిధంగా 60 ఏళ్ల పైబడ్డ వారికోసం ప్రత్యేకంగా సంఘాలు ఏర్పాటు చేసి, వారిని ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. తదనంతరం ఆశ వర్కర్లకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల అధికారులు ప్రజాప్రతినిధులు. నియోజకవర్గ మహిళ సంఘాల సభ్యులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంకెన్నాళ్లు? శిథిలావస్థలో అయిజ పెద్దవాగు బ్రిడ్జి

**- నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం! తక్షణం కొత్త బ్రిడ్జి నిర్మించాలి - బీజేపీ డిమాండ్**

**- హెచ్చరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు తపాలా రామాంజనేయులు**





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న పెద్దవాగు బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీనిపై ప్రయాణం ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బ్రిడ్జి దుస్థితిని నిరసిస్తూ సోమవారం అయిజ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి నాయకత్వం వహించగా, జిల్లా అధ్యక్షులు తపాలా రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తపాలా రామాంజనేయులు మాట్లాడుతూ అయిజ%-%కర్నూల్ ప్రధాన రహదారిపై ఉన్న పెద్దవాగు బ్రిడ్జి రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వంతెనపై పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడటం, పగుళ్లు విస్తరించడం నిత్యకృత్యమైందన్నారు. గుంతలు పడిన ప్రతిసారీ అధికారులు, పోలీసులు జేసీబీలతో ఎర్రమన్ను పోసి చేతులు దులుపుకుంటున్నారని, ఇది ప్రజల ప్రాణాలను కాపాడే శాశ్వత పరిష్కారం కాదని మండిపడ్డారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ గుంతల కారణంగా బైక్‌లు, ఆటోలు, కార్లు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు.గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలోనే వంతెన శిథిలావస్థకు చేరినా, ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోం దని ధ్వజమెత్తారు. ప్రజల భద్రతపై ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా, నూతన బ్రిడ్జి నిర్మాణం ఊసే ఎత్తకపోవడం శోచనీయమన్నారు. ఒక్క ప్రమాదం జరిగినా బాధ్యత ప్రభుత్వానిదేనని హెచ్చరించారు.తాత్కాలిక ప్యాచ్ వర్క్‌లతో ప్రజలను మోసం చేయడం ఆపి, తక్షణం నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. ప్రజల ప్రాణాల కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని, ఇప్పటికైనా స్పందించకపోతే ప్రభుత్వాన్ని కదిలించేలా భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నాయకులు బెల్లంకొండ నాగరాజు, లక్ష్మణాచారి, అంజి, వీరేష్ గౌడ్, ఖుషి, రవి గౌడ్, రాజశేఖర్, కృష్ణ, భీమన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- తెలుగింటి ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ**

**- ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి**





**దేవరకద్ర సూర్య న్యూస్ :** తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ. కార్యక్రమానికి శ్రీకారం చూడుతూ నేడు దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా. చీరలు పంపిణీ చేస్తున్నామని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామన్నారు, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. మహిళ సంఘాల మాదిరిగానే 15 నుండి 18 ఏళ్ల కిశోర బాలికల కోసం అదేవిధంగా 60 ఏళ్ల పైబడ్డ వారికోసం ప్రత్యేకంగా సంఘాలు ఏర్పాటు చేసి, వారిని ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. తదనంతరం ఆశ వర్కర్లకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల అధికారులు ప్రజాప్రతినిధులు. నియోజకవర్గ మహిళ సంఘాల సభ్యులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపి అరుణ



**నారాయణపేట జిల్లాప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణానికి చెందిన ఇద్దరికీ ఉట్కూట్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన ఒకరికి పాలమూరు ఎంపి డి కే.అరుణ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.వైద్య ఖర్చుల నిమిత్తం బిజ్వార గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మికి 60వేల రూపాయల చెక్కు,అలాగే నారాయణపేట పట్టణానికి చెందిన కమలాపూర్ సదానందకు 15 వేలు, దావాల్జికి 5వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి .సూచించారు. పేదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు, పోలీస్ సిబ్బంది కిట్లను, పోలీస్ వాహనాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, సిబ్బంది అందరూ ఫిజికల్ ఫిట్నెస్ ను కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని డి.ఎస్.పి పలు సూచనలు చేశారు, దొంగతనాలు జరగకుండా గస్తి పెంచాలని, త్వరితగతిన దర్యాప్తు చేసి కేసులను చేదించాలని ఎస్ఐ కి సూచించారు, అదేవిధంగా సిబ్బంది గ్రీవెన్స్ లను స్వీకరించచారు, అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో డి.ఎస్.పి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ తనిఖీలలో సిఐ నాగార్జున, ఎస్సై 2 రాజశేఖర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

### - శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** రాష్ట్రంలో ఉన్న మహిళలను మహారాణులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని వల్లపురెడ్డి పంక్షన్ హాల్‌లో పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలాల మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేశామని, కోటి మందిమహిళలను కోటిశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. బస్సులకు మహిళలను యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళాసంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోం దన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర



ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు.అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదినీ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి,మాజీ ఎంపీపీ పద్మ వెంకటరమణ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, బి.రాంచంద్రారెడ్డి,గంధం రంజిత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,పెబ్బేరు పట్టణ మాజీ సర్పంచ్ అక్కి సుశీల,కౌన్సిలర్ అక్కమ్మ, సురేందర్ గౌడ్, బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,తాసిల్దార్ మురళి గౌడ్, ఏపిఎం శ్రీనివాస్ ఏపీఎం శ్రీనివాస్ మరియు మండల నాయకులు,మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళం మధ్య జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ

### - ఎమ్మెల్యేను మాట్లాడకుండా అడ్డుకున్న మైనార్టీ చైర్మన్

**సూర్య ఉండవెల్లి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు సగం సగం మాత్రమే అందే చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దీంతో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెద్దుల కొత్వాల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలు మధ్య గందరగోళం కొనసాగింది. మంగళవారం అల్లంపూర్ చౌరస్తా లోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులతో వడ్డీ లేని రుణాల పంపిణీ కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతుంటే గందరగోళం కలిగించారు వారిని మాట్లాడనివ్వకుండా మైకు గుంజుకొని అడ్డుకోవడం జరిగింది. అనంతరం వడ్డీ లేని రుణాల మాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్నిక ల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎమ్మెల్యే విజయుడు.డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదూల కొత్వాల్ . హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని వారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మహిళల అభివృద్ధి కోసం





అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు వారి పేర్కొన్నారు ప్రతి ఒక్కరు మహిళా సంఘం లో సభ్యులుగా చేరి అభివృద్ధి కావాలని వారి ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాలకు చీరల పంపిణీ చేయడం జరిగిందని. చీరలతో జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు కోరారు. సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి. బస్సు కొనుగోలు సోలార్ ప్లాంట్ పెట్రోల్ పంపులు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు మహి

# అపార్ ఐడీ 100 శాతం పూర్తి చెయ్యాలి - డిఈఓ

### - త్వరలో విద్యార్థులకు స్కాలర్షిప్

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఎడ్ కళాశాల గాంధీ హాల్ లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా విద్యా శాఖ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. డీఈఓ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ కార్డుతో యు డైస్ పూర్తి చేయాలన్నారు. వారం రోజుల్లో తప్పనిసరిగా అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో యు డైస్ మరియు అపార్ ఐడీ పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థుల ఆధార్తో యు డైస్ పూర్తి అయ్యాక విద్యార్థుల వివరాలు,బయోమెట్రిక్ అప్డేషన్ చేసుకోవచ్చుని తెలిపారు.ఆధార్లో చేసిన మార్పులు యు డైస్ లో అప్డేట్ అవుతాయి.యు డైస్‌లో అప్డేట్ అవుతే అపార్లో ఆటోమేటిక్ గా విద్యార్థి వివరాలు కూడా అప్డేట్ అవుతాయి.యూ డైస్ పూర్తి చేసే క్రమంలో అనుమానాలున్న యూ డైస్ నిపునులు సలహాలు తీసుకొని 100 శాతం పూర్తి చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు.డ్రాప్ బాక్స్ లో ఉన్న విద్యార్థులను డ్రాప్ అవుట్ గా పరిగణిస్తారని,విధిగా డ్రాప్ బాక్స్ లో ఉన్న సిద్యార్టులు ఏదో ఒక పాఠశాలలో చూపించాలని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ,ఎస్టీ మరియు బీసీ విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్షిప్ అందించే దిశగా ప్రణాళికను సిద్ధం



చేస్తుందని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రుల ఆదాయ మరియు కులము సర్టిఫికెట్ లతో స్కాలర్షిప్ పొందవచ్చు అన్నారు.ప్రభుత్వం నుండి అందజేసే స్కాలర్షిప్ కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.యు డైస్ పూర్తి చేసే సమయంలో అనుమానాల నివృత్తికి యు డైస్ టెక్నీషియన్స్ ను సంప్రదించి పూర్తి చెయ్యాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ ఎ.ప్రవీణ్ కుమార్, అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్,యూ డైస్ జిల్లా కో ఆర్డినేటర్ నాగలక్ష్మి, సంపత్, వెంకటేశ్వర్ రెడ్డి, ఎఎస్ఓ ప్రశాంత్ ,పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు,ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757